ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- అధికారులు అలసత్వం కనిపించకూడదు
- ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-పొందూరు : పరిధిలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా ఉన్న కారణంగా పొందూరు ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి (సీహెచ్సీ)లో ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని సీహెచ్‌సీలో తాడివలస, కింతలి పీహెచ్‌సీలు, పొందూరు సీహెచ్సీ వైద్యులు, సిబ్బంది అభివృద్ధి కమిటీలతో సమీక్షాసమావేశం నిర్వహించారు. రోగులు దైవంలా భావించే వైద్యులు తమ వృత్తికి న్యాయం చేయాలని సూచించారు. పొందూరు సీహెచ్సీలో వైద్యులతీరుపై స్పీకర్ అసంతృప్తి వ్యక్తం చేసారు. ఉదయం 11 గంటలకు వచ్చి 1 గంటకే వెళుతున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయని తక్షణమే వైద్యుల తీరు మారేలా చర్యలు తీసుకోవాలని డిసిహెచ్ భాస్కరరావును ఆదేశించారు. వైద్యుల తీరు మారేలా చర్యలు తీసుకోవాలని డిసిహెచ్ భాస్కర రావును ఆదేశించారు. ఆసుపత్రిలో గైనిక్ వార్డులో మాత్రమే బాత్రూము ఉందని మిగిలిన బాత్రూంలలో నీరులేక వాడుకలో లేకుండా పోయాయని సిబ్బంది, రోగులు ఇబ్బంది పడుతున్నట్లు స్పీకర్ దృష్టికి రావడంతో తక్షణమే హెచ్ఐఎస్ నుంచి బాత్రూమ్‌ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీహెచ్సీలో ఓపి సంఖ్యపై అసహనం వ్యక్తం చేసారు. 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటే రోగుల సంఖ్య ఎందుకు పెరగదని ప్రశ్నించారు. రాత్రి సమయంలో కనీసం ఒక డాక్టరైనా అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. మందుల కొరత లేకుండా చూసుకోవాలని అవసరమైతే హెచ్ ఎస్ నిధులతో అవసరమైన మందులు కొనుగోలు చేయాలని ఆదేశించారు. వైద్యపరికరాలు కొరత ఉంటే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఆసుపత్రిలో డెలివరీలు, సిజరిన్లు పెరిగేలా చూడాలని వైద్యులకు సూచించారు. సీహెచ్‌సీ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్ననూతన ఆసుపత్రి భవనాలు త్వరగా పూర్తయ్యేలా చూడాలని ఏపీఎంఐడీసి అధికారులను ఆదేశించారు. కింతలి, తాడివలస పీహెచ్సీలలోను మందులు వైద్యపరికరాలు పూర్తిస్థాయిలో ఉండేలా చూడాలని వైద్యులను ఆదేశించారు. ఇకపై ప్రతీ 3నెలలకు నిర్వహిస్తానని పనితీరు మారకున్నా, ప్రజలనుంచి పిర్యాదులు వచ్చిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనంతరం ఆసుపత్రి పరిశరాలను, నిర్మాణంలో ఉన్న నూతన ఆసుపత్రి భవనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పొందూరు సర్పంచ్ ఆర్. లక్ష్మి, పొందూరు సీహెచ్సీ అభివృద్ధి కమిటీ కన్వీనర్ గిరి, మండలపార్టీ అధ్యక్షులు పి. రమేష్ నాయకులు కె.రమణమూర్తి, జి.మోహన రావు, బి. సునీల్, జి. నాగరాజు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సహకరిస్తా

కలెక్టర్‌ను కలిసిన ఎన్జీఓ నేతలు

విశాలాంధ్ర-(శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ లాఠకర్‌ను అయన ఛాంబర్లో గురువారం ఎన్జీఓ సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు చౌదరి పురుషోత్తం నాయుడు, జిల్లా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు హనుమంతు సాయిరాం, చల్లా శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన జిల్లా, టౌన్ సంఘ కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు. జిల్లాలో ఉద్యోగులు మంచి సేవలు అందిస్తున్నారని కలెక్టర్ సంతృప్తిని వ్యక్తపరిచారు. ఉద్యోగుల సమస్యల సంఘ నేతలు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం కొరకు తనవంతు సహకారం అందిస్తానని కలెక్టర్ శ్రీకేష్ లత్కర్ హామీనిచ్చారు. అనంతరం జాయింట్ కలెక్టర్ నవీన్‌ను ఎన్జీఓ సంఘ నేతలు మర్యాదపూర్వకంగా కలసి అభినందించారు. కలెక్టర్, జె.సి.ని కలసినవారిలో జిల్లా, టౌన్ సంఘ నేతలు బడగల పూర్ణచంద్రరావు, బి.నవీన్, శశిభూషణరావు, రవికుమార్, జి. రత్నకుమార్, కె. రోజాకుమారి, మమతాకుమారి, నారాయణమ్మ, సబినాబేగం తదితరులు వున్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసేకోవాలి

విశాలాంధ్ర-రణస్థలం : నిరుద్యోగ యువతి, యువకులు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అరబిందో పరిశ్రమ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ యుఎన్ బి రాజు కోరారు. గురువారం మండలంలో వరిశాం గ్రామంలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ సర్టిఫికేషన్ కార్యక్రమాన్ని డా॥ బిఆర్ అంబేధ్కర్ విశ్వవిద్యాలయంతో అనుసంధానమై ఎంఎస్‌సి చదివిన విద్యార్థులకు ఫార్మా పరిశ్రమకు కావల్సిన అర్హతలకు గత 4 నెలలుగా 7 బ్యాచ్‌ల 50 మంది విద్యార్థులకు శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా యుఎన్‌బి రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువకులు పరిశ్రమలకు కావల్సిన నైపున్యాలను మెరుగు పర్చుకోవాలని తెలిపారు. ఇటువంటి అవకాశాలను యువత అందిపుచ్చు కోవాలన్నారు. అనంతరం యువతకు శిక్షణ సర్టిఫికేట్లను అందజేశారు. పరిశ్రమ

పేదల పాలిట వరం వైఎస్ఆర్ బీమా

సర్పంచ్ ప్రతినిధి మద్దిలి ఈశ్వరరావు

విశాలాంధ్ర-కవిటి : పేదల పాలిట వరం వైఎస్ఆర్ బీమా పథకం అని సర్పంచ్ ప్రతినిధి మద్దిలి ఈశ్వరరావు అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని బెలగాం పంచాయతీ దేవద వీధిలో దేవద కామరాజు అనేవ్యక్తి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ప్రభుత్వం నుండి వైస్సార్ బీమా పథకం ద్వారా తక్షణ సహాయంగా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సర్పంచ్ ప్రతినిధి ఈశ్వర్ రావు చేతులమీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వర మాట్లాడుతూ వైఎస్ఆర్ బీమా పథకం ఆపదలో వున్న బడుగు, బలహీన, పేదలకు అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు చిన్నయ్య, నేతాజీ, పంచాయతీ కార్యదర్శి మోహన్‌రావు, వెల్ఫేర్ అసిస్టెంట్ సురేష్, గ్రామస్తులు జీరు దాసు, తుంబయ్య, దాలయ్య,గిరి, రామచంద్ర, కృష్ణమూర్తి, దుర్యోధన తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను మంత్రి పరామర్శ

విశాలాంధ్ర -వజ్రపుకొత్తూరు: మండలంలో మహాదేవపురం గ్రామంలో ఇటీవల అంబల చినబాబు, తెంబూరు రాజన్నలు మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మృతుల కుటుంబాల ఇళ్లకు వెళ్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రితో పాటు తమ్మినాన శాంతారావు, కోఆప్సన్ సభ్యులు మారాడ భాస్కరరెడ్డి, హనుమంతు రామ్మోహనదొర, పుక్కళ్ల లక్ష్మణ్‌లు ఉన్నారు.

సమస్యలను తక్షణమే పరిష్కరించాలి : ఎమ్మెల్సీ ఆదేశాలు

విశాలాంధ్ర-టెక్కలి: టెక్కలి మేజర్ పంచాయతీ సచివాలయం-4 పరిధిలో శివాలయం వీధి, మెయిన్‌రోడ్డు వీధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ 101వ రోజు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్క సమస్యని తెలుసుకుని తక్షణమే పరిష్కారమయ్యే దిశగా చర్యలు చేపట్టారు. పలు సమస్యల పరిష్కారం కొరకు అక్కడే ఉన్న అధికారులను ఆదేశించి తక్షణమే పరిష్కారమయ్యేదిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి అట్ల రాహుల్, పిఎసిఎస్ చైర్మన్ పొన్నాన జనకమోహన్, స్థానిక సర్పంచ్ గోండేల సుజాత, టెక్కలి మండల కన్వీనర్ బగాది హరి, టెక్కలి టౌన్ ఎంపీటీసీ సభ్యులు, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్, పలు ఆలయకమిటీ చైర్మన్‌లు, వైశ్య సంఘ అధ్యక్షులు, వార్డు సభ్యులు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, పార్టీనాయకులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, పాల్గొన్నారు.

జిల్లా కీర్తిని పెంచిన బాడీ బిల్డర్స్

విశాలాంధ్ర-(శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ఈనెల 20 తేదీన జిఎంఆర్ కాలేజీలో మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీలు జరిగాయి. శ్రీకాకుళం జిల్లా నుంచి సుమారు 25మంది పాల్గొన్నారు. ఇందులో విజయం సాధించినవారిలో కె. శేఖర్ మెన్స్ ఫిజిక్‌లో ప్రథమ స్థానం, 999 జిమ్ పి.సోమశేఖర్ హెరామ్ గార్డ్ మాస్టర్ విభాగంలో మూడవ స్థానం, ఆర్ట్స్ కాలేజ్ జిమ్ ఎస్‌కె అబ్దుల్ ఖాన్ హెరాంగార్డ్ 60లో మూడవ స్థానం, వైటిహెచ్ జిమ్ కె. గౌరీ శంకర్ 65లో ప్రథమ స్థానం, ఆమదాలవలస ఎస్‌కె. అబ్దుల్ ఖాన్ మాస్టర్ విభాగంలో ప్రథమ స్థానాలు సంపాదించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా సెక్రెటరీ వి.విజయకుమార్, బి.ప్రసాద్, 999 జిమ్ అధినేత ఎస్.శివకుమార్, సీనియర్ బాడీబిల్డర్ పి.గోపాల్, కోచ్ భాస్కర్‌లు వారికి అభినందనలు తెలిపారు.

అధికారులకు సహకరించాలి : తహశీల్దారు

విశాలాంధ్ర-మెళియాపుట్టి: రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఆయా ఆర్బికేలలో పని చేస్తున్న సిబ్బంది వచ్చి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని ఇప్పటికే ధాన్యం కొనుగోలు జరుపుతున్నామని, అలా వచ్చే వారికి సహకరించాలని తహసిల్దార్ సరోజినీ రైతులకు కోరుతున్నారు. గురువారం మండలంలో గల శేఖరాపురం గ్రామానికి సందర్శించి పలువురు రైతులతో మాట్లాడుతూ ధాన్యం ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు జరుపుతుందని, తద్వారా గిట్టుబాటు ధర పలికి న్యాయం జరుగుతుందని ఆ దశగా రైతులు అధికారులకు సహకరించాలన్నారు. ఆర్.బి.కెల ద్వారా కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని రైసు మిల్లులకు తరలిస్తామన్నారు. ఈ సందర్శనలో ఆమెతోపాటు వ్యవసాయధికారి దానకర్ణుడు, సిబ్బంది, రైతులు తదితరులున్నారు.

జిల్లాకు రానున్న రాష్ట్రస్థాయి తనిఖీ బృందాలు

డ్వామా పిడి జీవి చిట్టి రాజు

విశాలాంధ్ర-శ్రీకాకుళం : త్వరలో జిల్లాకు రాష్ట్రస్థాయి ప్రత్యేక తనిఖీ బృందాలు రానున్నాయని, మండలాల్లో పనులు జరిగిన తీరు, రికార్డుల నిర్వహణ, తదితర వివరాలను పరిశీ లించనున్న నేపథ్యంలో సిబ్బంది పూర్తిస్థాయి సమాచారంతో సిద్ధంగా ఉండాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పదక సంచాలకులు జీవి చిట్టి రాజు సిబ్బందికి సూచించారు. పరిశీలన సమయంలో వైఫల్యాలు కనిపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గురువారం జిల్లాలోని 30 మండలాల సిబ్బందితో పిడి నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ సమీక్షలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ స్థాయిలో కూలీల మొబలైజేషన్పై ప్రత్యేక దృష్టిని సారించడంతోపాటు సగటు వేతనం రూ. 250 వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూగర్భ జలమ ట్టాన్ని పెంపొందించే పనులతో పాటు ఇతర రకాల పనులు చేపట్టేందుకు ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారు. వ్యక్తిగత పండ్ల తోటల పెంపకం పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, శత శాతం మొక్కలు క్షేత్రస్థాయిలో ఉండే విధంగా చూడాలన్నారు. మండలాల నుండి ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన విజయ గాథలను పంపించమని పదేపదే చెబుతున్నప్పటికీ కనీస స్థాయి స్పందన రావడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమృత్ సరోవర్ పనులు త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హౌసింగ్ 90 రోజుల పనిదినాలకు సంబంధించి మండలాల్లో ఆశించిన ప్రగతి కనిపించడం లేదని, చెల్లింపులు వేగవంతం చేయాలన్నారు. సకాలంలో వేతనాలు చెల్లింపులకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీల్లో నిధులు ఉన్నదా ఉపాధి హామీ పథకం పనుల వద్ద నేమ్ బోర్డులు ఏర్పాటు పనులు త్వరగా చేపట్టాలన్నారు. సామాజిక తనకి రికవరీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ మేనేజర్ స్వరూప రాణి, ఏపీ డిజి హరిత, ప్లాంటేషన్ మేనేజర్ శ్యామల, సూపర్వైజర్ జి.రామచంద్రరావు, హెచ్ఆర్ మేనేజర్ విజయవాణి, డిఆర్ పి మన్మధరావు, ఏపీవోలు, ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అస్వస్థత

విశాలాంధ్ర-పోలాకి : ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఐరన్ మాత్రలు వేసుకున్న అనంతరం అస్వస్థతకు గురయ్యారు. గురువారం మండలంలో గల నందిగాం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆరోగ్యం కోసం మాత్రలు వేసుకోవడంతో కడుపు నొప్పి వాంతులు వస్తున్నట్లు ప్రధాన ఉపాధ్యాయులకు విద్యార్థులు సమాచారం ఇచ్చారు. దీంతో తక్షణమే ప్రధానోపాధ్యాయులు కిల్లి సింహాచలం చొరవతో పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు తరలించారు. ఆరోగ్య కేంద్రం విస్తరణ అధికారి నల్లి రవికుమార్ పర్యవేక్షణలో విద్యార్థులు మెరుగైన వైద్యం పొందారు. విషమించిన పరిస్థితి లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. 27మంది విద్యార్థులుగల పాఠశాలలో పదిమంది వరకు అస్వస్థతకు గురవడంతో ఆందోళన చెందారు. విద్యార్థుల పరిస్థితిని సమీక్షించుకొని పర్యవేక్షణ చేసిన ప్రధాన ఉపాధ్యాయులు కిల్లి సింహాచలం వైద్యులకు అభినందనలు తెలిపారు.

పుస్తకాలు వితరణ

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : మండలం డోకులపాడు ప్రాథమిక పాఠశాలలో నవోదయ చదువుతున్న విద్యార్థులకు గురువారం గజరాపు గిరిబాబు, లండ మురళీకృష్ణ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కళావతి, పిఎంసి చైర్మన్ మోహన్‌లు పాల్గొన్నారు.

గణిత ఖ్యాతిని ప్రపంచదేశాలకు చాటిచెప్పిన వ్యక్తి రామానుజన్

ఘనంగా గణిత పితామహుడు శ్రీనివాసరామానుజన్ 135వ జయంతి

విశాలాంధ్ర-శ్రీకాకుళం : స్థానిక అరసవల్లి రోడ్లో నున్న 'శర్వాణి విద్యాలయ'లో గణిత పితామహుడైన శ్రీనివాసరామానుజన్ 135వ జయంతోత్సవం జరిగింది. ఈ సందర్భంగా అంధవరపు సూరిబాబుగారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో గణితశాస్త్రానికి పేరు సాధించిన వ్యక్తి శ్రీనివాసరామానుజన్ తమిళనాడు రాష్ట్రంలోని కుంభకోణం గ్రామంలో జన్మించి భారతదేశానికే వన్నెతెచ్చిన గణితశాస్త్రజ్ఞుడని కొనియాడారు. అతనిని స్ఫూర్తిగా తీసుకొని గణితంలో ప్రతి విద్యార్థి సాధన చేసి పేరు ప్రఖ్యాతులు తీసుకురాగలరని ఆకాంక్షించారు. 1903వ సం॥లో మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, అప్పటికే అతను సాధించిన గణిత విజ్ఞానం వలన మద్రాసు విశ్వవిద్యాలయం సుబ్రమణ్యం ఉపకారవేతనం దక్కిందని కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధులు, శాస్త్రవేత్తలకోసం తెలుసుకొని వారి ద్వారా స్ఫూర్తిని కలిగి దేశానికి గర్వపడేలా ప్రతి విద్యార్థి సాధించాలని తెలియజేసారు. సంస్థ కరస్పాండెంట్ ఎ. ఆంజనేయులు మాట్లాడుతూ రామానుజన్ జీవిత చరిత్రను, అతను సాధించిన విజయాలను గురించి వివరిస్తూ గణితత్రయం అయిన సర్వశ్రీ హార్డీ, లిటిల్వ్, రామానుజన్ ముగ్గురు శ్రీ రామానుజన్ యొక్క పరిశోధనల మీద ఎంతో పరిశ్రమించారని వివరించారు. పాఠశాల హెడ్ మిస్ట్రెస్ డా? కె. రేఖ మాట్లాడుతూ విశిష్ఠ భారతదేశ గణిత శాస్త్రవేత్త రామానుజన్ నెంబరు 1729 ఒక విశేషమైన నెంబరని, భారతదేశం వేదగణితానికి పుట్టినిల్లని, ప్రతి విద్యార్థి సాధనతో గణిత ప్రజ్ఞ సాధించాలని ఆకాంక్షించారు. శ్రీ మిత్రఅకాడమీ వారు నిర్వహించిన 'రామానుజన్ టాలెంట్ టెస్ట్' లో విజయం సాధించిన శర్వాణి విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికేట్లను అంధవరపు సూరిబాబుగారు అందజేసారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఆసక్తి కలిగించే వివిధ మేథ్స్ ప్రాజెక్ట్సు సూరిబాబుగారు సందర్శించారు. ఈ కార్యక్రమములో గణిత ఉపాధ్యాయులు డి. రవి, కె. త్రినాథ్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళిలో : భారతదేశ పేరు ప్రతిష్టలు, గణిత ఖ్యాతిని ప్రపంచ దేశాలకు తెలియజేసిన ఘనత శ్రీనివాస రామానుజన్ దేనని చీపుర్లపాడు సర్పంచ్ నేతింటి అప్పలస్వామిచిన్నమ్మడు అన్నారు. గురువారం మండలం లోగల ఊడికలపాడు మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలవేసి నివాలర్పించారు. ఈసందర్భంగా విద్యార్థులకు క్విజ్, డ్రాయింగ్, తదితర పోటీలను నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం దైనందిన జీవితంలో గణితం అవశ్యకత, గణితంలో రాణించుటకు మెళకువులు తెలియజేశారు. అలాగే మండల కంద్రంలోగల బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ నెయ్యిల చంద్రరావు ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవము వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ డబ్బీరు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గణితంపై క్విజ్, శ్రీనివాసరామానుజన్‌పై వకృత్వము, వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.సాయి ప్రశాంత్, ఎన్.చైతన్య తదితరులు పాల్గొన్నారు. కాగా జాతీయ గణిత దినోత్సవంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.ఫణీంద్రకుమార్‌కు కార్యాలయ సూపరెంటెంట్ ఎస్.రాజేశ్వరమ్మ, సిబ్బందితో కలిసి ఘనంగా సన్మా నించారు. స్వీట్స్ పెంచిపెట్టారు. అయితే ఎంపీడీవో పణీంద్రకుమార్ ప్రభుత్వ పాఠశాలలో మొదటి లెక్కలు ఉపాధ్యాయులుగా పనిచేసి ఉన్నారు.

సరుబుజ్జిలిలో : గణిత దినోత్సవ సందర్భంగా సరుబుజ్జిలి మండలం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల కొత్తకోట ఆవరణలో ప్రధానోపాధ్యాయు రాలు టీ.లక్ష్మీ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు, అదే విధంగా గణిత ఉపాధ్యాయులు లావేటి సుజాత ఆధ్వర్యంలో జీవిత చరిత్ర బుర్రకథను కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ లావేటి గోపి, టీ ధనలక్ష్మి, ఉషారాణి, విశ్వేశ్వం రావు, పార్వతీశం, గోపాల్ రావు, రాజారావు, ముకుంద రావు, గణపతి రావు, రమేష్ కుమార్, సీతారామరాజు, కమల, మన్మధరావు, చౌదరి, పాఠశాల సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

టెక్కలిలో : అమ్మఒడి పాఠశాలలో ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అమ్మఒడి పాఠశాల డైరెక్టర్ బరాటం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలతో అలంకరించి దీపారాధన చేసారు. విద్యార్థులు ప్రార్ధన గీతంతో ప్రారంభించారు. ఈకార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు బాలాజీ, కమలాకర్, సుధ మేడమ్ పాల్గొని గణిత గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్ట్‌ని పరిశీలించి ఉపాధ్యాయులకు, విద్యార్థలకు వివరించారు. గణిత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు డైరెక్టర్ బరాటం శ్రీనివాసరావు చేతులమీదగా బహుమతులు ప్రధానం చేసి విద్యార్థులకు గణిత గొప్పతనాన్ని తెలియజేస్తూ పాఠశాలలో విద్యార్థులు విద్యతో పాటు విలువలు కూడా నేర్చుకొని మరెన్నో విజయాలు అందుకొని జీతంలో ఆనందంగా వుండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజవంతం చేశారు.

కాశీబుగ్గలో : విద్యార్థులు మెలుకువలతో కూడిన విద్యను నేర్చుకోవాలని పలాస యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ ఎన్.సి.దాస్ అన్నారు. గురువారం జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా పలాస మండలం రామక్రిష్టాపురం సత్యసాయి విద్యావిహార్‌లో మేథ్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యను బట్టీ పెట్టకుండా మెలుకువలతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. కార్యక్ర మంలో పాఠశాల మేనేజర్ వినోద్, విశ్రాంతి ఎంఇవో సుడియా సత్యన్నారాయణ, ట్రస్టు చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రతీచౌదరిలు పాల్గొన్నారు.

పలాసలో : ప్రభుత్వ జూనియన్ కళాశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, గణిత ఉపాధ్యా యులు బాడ వెంకట మోహన్‌కు విద్యార్థులు సన్మానించారు.

మందసలో : మండలంలో సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ప్ర ధా నో పా ధ్యా య ు లు సి . హెచ్. వి శ్వ నా థ ం అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో శ్రీనివాజ రామానుజన్ చిత్రపటానికి పూల మాలలు వేసి రామానుజన్ గణితానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం గణిత ఉపాధ్యాయులు సి. హెచ్. విశ్వనాధం, సింహాచలపతి, గవ్వ భీమారావులను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కరుణాకర్, సుశాంత్‌కుమార్, ఢిల్లీ, నారాయణరావు, శశి, తనుజా, మోహనరావు, హరితారాణిలు పాల్గొన్నారు.

టెక్కలిని గెలిపించి సీఎం జగన్‌కు కానుకగా ఇద్దాం...

వైఎస్సార్సీపీ కార్యకర్తల సమావేశంలో నియోజకవర్గ పరిశీలకుడు వెంకటరెడ్డి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : రాష్ట్రంలో కుప్పంతోపాటు టెక్కలిలో వైఎస్సార్సీపీ విజయమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్సార్సీపీ నియోజకవర్గ పరిశీలకుడు కాయల వెంకటరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళ అధ్యక్షురాలు కిల్లి కృపారాణిలు అన్నారు. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ నేతృత్వంలో కోటబొమ్మాళి మండలం కొత్తపేట ఓ ప్రైవేటు కళ్యాణ మండపంలో మండల స్థాయి వైఎస్సార్సీపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలుగా టెక్కలిలో ప్రజలు ఓట్లు వేస్తే అచ్చెన్నాయుడు గెలవడంలేదని కేవలం ఓటర్లను భయపెట్టి, దౌర్జన్యాలతో గెలుస్తున్నార న్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ, పంచాయతీ స్థాయిలో కింజరాపు కుటుంబం కబంద హస్తాల నుంచి విముక్తి కలిగించారని, 2024 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ కంచుకోటను బద్దలు కొట్టాలన్నారు. ఈవిషయంలో తనతో పాటు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అండగా ఉంటామని కార్యకర్తలకు భరోసానిచ్చారు. ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో కన్వీనర్ల నియామక ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా దౌర్జన్యకాండతో రాజకీయ పబ్బం గడుపుతున్న అచ్చెన్నాయుడుకు చెక్ పెట్టేందుకు పార్టీ కార్యకర్తలంతా సైనికులై సమిష్టిగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, జిల్లా రైతు భరోసా అడ్వైజర్ కమిటి సభ్యుడు కవిటి రామరాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు దుక్క రోజా రామక్రిష్ణ, బోయిన నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కాళ్ళ సంజీవరావు, గడ్డవలస నాగభూషణరావు, గురువెళ్ళి కేశవరావు, నూక సత్యరాజు, సుంకరి జనార్థనరావు, నేతింటి అప్పలస్వామి, బలగ సూర్యరావు, బమ్మిడి గణపతిస్వామి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర-సోంపేట : మండలం జింకిభద్ర మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అనంతరం గణిత దినోత్సవం సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పాఠశాలలో నిర్వహించిన గణిత ఎగ్జిబిషన్ పరిశీలించి తర్వాత గణిత ఉపాధ్యాయులు వేణుగోపాల్ బెహరాను సాలువతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ దాసుతో జింకిభద్ర సర్పంచ్ తామాడ పద్మావతి శేఖర్, వైస్ సర్పంచ్ సాహుకారి జాని, లక్ష్మినారాయణ మాస్టార్, లక్ష్మణరావు, బత్తుల షన్ముఖరావు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అద్దె ప్రాతిపదికన పోలీసు షాప్‌లు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: జిల్లాలో మూడు పోలీసు షాపింగ్ కాంప్లెక్స్ లలో ఆరు షాప్‌లకు అద్దె ప్రాతిపదికన నిర్వహణకు ఈ నెల 30వ తేదీ శుక్రవారం బహిరంగ వేలం చేపడుతున్నామని జిల్లా ఎస్పీ జిఆర్ రాధిక తెలిపారు. ఈమేరకు గురువారం పత్రిక ప్రకటన జారీ చేశారు. శ్రీకాకుళం పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయం ముందు భాగంలో ఉన్న ఒక షాప్, రెండువ పట్టణ పోలీసు స్టేషన్ వెనుక భాగాన ఉన్న పాత షాపింగ్ మాల్ లో నాలుగు షాపులు, శ్రీకాకుళం సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయం వద్ద ఒక షాప్ మొత్తానికి ఆరు పోలీసు షాపింగ్ కాంప్లెక్స్‌లను అద్దె ప్రాతిపది కన నడుపుటకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఈమేరకు ఆసక్తి గలవారు బహిరంగ వేలంలో పాల్గొనగలరు. నిర్వహణకు ఆసక్తిగల వారు జిల్లా పోలీసు కార్యాలయంలో 30వతేదీన హాజరు కాగలరని ఎస్పి తెలిపారు. పూర్తి వివరాలకు వేల్పర్ ఆర్ఐ ఉమామహేశ్వర రావు (63099 90841) ఫోన్ నెంబర్‌నకు లేదా (itcores-rikakulam@ gmail.com) మెయిల్ ద్వారా సంప్రదించవచ్చని ఆమె తెలిపారు.

దేవాలయాలలో చోరీలు దారుణం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : శ్రీకాకుళం జిల్లాలో ఇటీవల కాలంలో యదేశ్చగా జరుగుతున్న హిందూ దేవాలయాల్లో చోరీలు, దారుణంగా ఉన్నాయని, ఇటువంటి సంఘటనలు పలు అనుమానాలకు దారితీస్తుందని బీజేపీ టెక్కలి నియోజకవర్గ కన్వీనర్ మరియు బీజేపీ ఆంధ్రప్రదేశ్ పొలిటికల్ ఫీడ్-బ్యాక్ డిపార్ట్మెంట్ మెంబర్ హనుమంతు ఉదయ్ భాస్కర్ ఆవేదన వ్యక్తంచేశారు. దండుగోపాలపురం, శ్రీకాకుళం హిందూ దేవాలయాల్లో నిన్నారాత్రి జరిగిన దుశ్చర్యలు తీవ్రంగా ఖండించారు. టెక్కలి నియోజకవర్గ%శ% పరిధిలో ఇలాంటి చర్యలు ఉధృతంగా సాగటంవెనుక రహస్యం ఏమిటో పోలీసు శాఖవారు నిగ్గుతేల్చాలని కోరారు. పోలీసు శాఖ అధికారులు సకాలంలో స్పందించకపోవటం వల్ల మళ్ళీ మళ్ళీ అదే దేవాలయాల్లో చోరీ సంఘటనలు పునరావృతం అవుతున్నాయని అన్నారు. గతంలో ఎస్పీ అమిత్బర్దర్ సీసీ కెమెరాల నిఘాపరికరాలు నెలకొల్పినప్పటికి, అవి పూర్తిస్థాయి లో పనిచెయ్యకపోవటంవల్ల ఎలాంటి ఫలితము లేకపోతోందని ఉదయ్‌భాస్కర్ విచారం వ్యక్తం చేశారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో హిందుత్వానికి గండికొట్టే విధంగా, ఆంధ్రరాష్ట్ర ప్రజల మనోభావాలు కించపరిచే విధంగా ఉన్నాయని, హిందూ దేవాలయాల ఆదాయాన్ని క్రైస్తవమతం అభివృద్ధి కోసం వేచించటం అవమానకరం అని అన్నారు. అంతర్వేదిలో రథాన్ని దహనం చేసిననుంచి నేటివరకు బీజేపీ తీవ్రంగా ఖండిస్తూ వైకాపా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నప్పటికీ, పోలీసుల నిఘా ఏర్పాటు విషయంలో ప్రభుత్వం వైఫల్యాలను చవిచూస్తుందని, ఇందుకు ప్రభుత్వం తగిన తక్షణ చర్యలు చేపట్టి శాశ్విత పరిష్కారం చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

కాకినాడ ఆదిత్యలో జాతీయ గణిత దినోత్సవం

విశాలాంధ్ర -శ్రీకాకుళం: జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎక్సోనెంట్ -2 కే22 ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. బీఆర్ ఏ యు గణిత విభాగ ఆచార్యులు డా. విజయ కుమార్ మాట్లాడుతూ గణితం మీద పట్టు సాధిస్తే పోటీ పరీక్షల్లో విజయం తథ్యం అని, ఇష్టంగా చదివితే గణితం సులువుగా అర్థం అవుతుంది అన్నారు. నేటి పోటీ పరీక్షల్లో రీజనింగ్, అర్థమేటిక్ సబ్జెక్ట్ లు ఉన్నాయి అని గణితం మీద పూర్తి పట్టు సాధిస్తే విజయం మీదే అన్నారు. అనంతరం గణిత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీ ల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ వీ వేణుగోపాల్, గణిత విభాగాది పతి శివకృష్ణ,అర్ సంతోష్ కుమార్, ఎల్ కృష్ణారావు, డీ లక్ష్మణ రావు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రామానుజన్ జయంతి

శ్రీనివాస రామానుజన్ విగ్రహా ఆవిష్కరణ.

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని సిలగాం, రాజపురం, కవిటి,పి వైజి పుట్టుగ, బోరివంక, ఇద్దివానిపాలెం తదితర పాఠశాలల్లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ జన్మదినం పురస్కరించుకొని రాజపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఒరియా స్కూలు అసిస్టెంట్ దేవేంద్ర రౌలో ఏర్పాటుచేసిన శ్రీనివాస రామానుజన్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. పివైజి పుట్టుగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు దేవదాస్ చేతుల మీదుగా శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు చేతులమీదుగా శ్రీనివాస్ రామానుజన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మల్లేశ్వరరావు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. బోరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సనపల రామకృష్ణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూలమాలువేసి నివాళులర్పించారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా సిలగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్, సర్పంచ్ కడియాల హేమలత బాబురావు పాల్గొని శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలోని ఇద్దివానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం, శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా విద్యార్థులకు ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మురళి ప్రకాష్ చేతుల మీదుగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులు బి.వెంకటేశ్వరరావు, భగవాన్,బి. తేజేశ్వరిలకు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది ఎస్.రాజబాబు, నాగరాజు, ధనుంజయ,పి రామచంద్రరావు, లక్ష్మి భాయ్, కల్యాణి, మురళీధర్ పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గణిత దినోత్సవంపై గణిత ఉపాధ్యాయురాలు ప్రణీత గణిత ప్రతిభ పరీక్ష పెట్టి గెలుపొందిన విద్యార్థులకు శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ లొల్ల రాజేష్ చేతుల మీదుగా బహుమతులు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో ఇటు వంటి కార్యక్రమాలు వలన విద్యార్థుల్లో నైపుణ్యతల పెరుగుతాయని తద్వారా మేధాశక్తి పెరిగి విద్యార్థులకు మంచి భవిష్యత్తు వస్తుందని అన్నారు.అనంతరం గణిత ఉపాధ్యాయులకు బహుమతులు అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎచ్చెర్లలో : మండలంలోని ఎచ్చెర్ల గ్రామంలోని శ్రీవెంకటసాయి పాఠశాలలో గణిత శ్రీనివాస రామానుజన్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ చిన్నప్పటి నించే గణితం పట్ల ప్రతిభను చూపి ప్రపంచ స్థాయి పేరును రామాజున్ గడించారన్నారు. అతి తక్కువ కాలంలోనే బ్రిటీషు వారు పరిపాలన చేస్తున్న కాలంలో అత్యున్నతమైన పరిశోధనలు చేసారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శాంతి, సంధ్యారాణి, సంధ్య, నాగమణి, అనిత తదితరులు పాల్గొన్నారు.

జలుమూరులో : మండలం ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ఘనంగా గణిత దినోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ప్రిన్సిపల్ శారదా కుమారి గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గణితం ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఆమెతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళిలో : ఈ మండలం సంతబొమ్మాళి ఎంపీ మోడల్ పాఠశాల, బోరుభద్ర, దండుగోపాపురం సంతబొమ్మాళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు, డాక్టర్ అంగూరు రామారావు, టీ వి రమణమూర్తి, పి.జానకిరామయ్య లు రామానుజన్ చిత్ర పటా లకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. , అబ్దుల్ కలాం, వివేకానంద విగ్రహానికి మరియు జాతీయనాయకుల విగ్రహాలకు పాటశాల ప్రధానోపాధ్యాయులు పి.జానకిరామయ్య, లక్ష్మికాంతం టీచరు,భవాని మేడంగారు పష్పమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈకార్ర్యక్రమాల్లో ఉపాధ్యాయులు, కె సన్యాసిరావు, ఎల్ వి రమణ, బాడాన రాజు, తూట భాస్కరరావు, వీరభద్రరావు ఆదికేశవరెడ్డి, లక్ష్మీకాంతం, భవాని, లక్ష్మి, చంద్రశేఖర్, సూర్యకాంతం, సునీత, పార్వతి, అరుణశ్రీ, ఉమాకుమారి, చిన్నారావు, రాము, నాగలక్ష్మి, మార్కండేయులు, పాల్గొన్నారు.

సోంపేటలో : సోంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 మరియు 2 యూనిట్ల ఆధ్వర్యంలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినం సందర్భంగా గురువారం గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సత్యన్నారాయణ, గణిత అధ్యాపకులు జి.సంధ్యారాణి రామానుజన్ చేసిన సేవలు, ఆవిష్కరణలు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సత్యన్నారాయణతో పాటు ఎజిఎం ఓ.హరిప్రసాద్, ఎన్ఎస్ఎస్ పిఓలు ఎ.రామినాయుడు, ఎం.ప్రసాద్ అధ్యాపకులు శ్రావణ్‌కుమార్, యుగంధర్, వెంకటరావు, నారాయణరావు, కల్పన, సంధ్యారాణి, భబితకుమారి, రూపావతి, ఎస్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

దిద్దుబాటులతో సాగిన సామాజిక తనిఖీ

విశాలాంధ్ర-పోలాకి : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు నిర్వహణ రికార్డులలో దిద్దుబాటులు ఉన్నట్లు తనిఖీ నిర్వాహకులు గుర్తించారు. గురువారం పోలాకి మండల పరిషత్ ప్రాంగణంలో జరిగిన సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. సామాజిక తనిఖీ జవాబుదారీతనం, పారదర్శకత ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సామజిక తనిఖీ కార్యక్రమం మండల స్థాయిలో వేతనదారులు లేకుండా సాగినట్లు పలువురు చెప్పుకుంటున్నారు. సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో వేతన దారులు లేకపోవడంతో సిబ్బందితో కార్యక్రమం కొనసాగించారు. కొత్త రేవు పంచాయతీలో కక్షపూరితంగా క్షేత్ర సహాయకులు పని కల్పించడం లేదని వేతన దారుడు ఫిర్యాదు చేసినట్లు సామాజిక తనిఖీదారుడు ప్రజా వేదిక వద్ద వెల్లడించారు. ఉపాధి పనులు నిర్వహణలో సర్పంచ్ కు తెలియకుండా పనులు నిర్వహిస్తున్నట్లు కొత్తరేవు సర్పంచ్ ప్రతినిధి విష్ణుమూర్తి ప్రజా వేదికలో ఆరోపించారు. కార్యక్రమం ముందుగా డ్వామా జిల్లా అధికారి జీవి చిట్టి రాజు మాట్లాడుతూ ప్రతి వేతనదారుడుకు 250 రూపాయలు వేతనంగా ఉండేటట్లు పని కల్పించాలని అన్నారు. రోజుకు ఆరు గంటల కాలం పని చేయాలని చెప్పారు. వేతన దారుడు కి 250 రూపాయలు వేతనం ఉండేటట్లు క్షేత్ర సహాయకులు కృషి చేయాలని చెప్పారు. 200 రూపాయలలోపు వేతనం వస్తుంటే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మండల పరిషత్తు అధికారికి ఆదేశించారు. ఒక కోటి 45 లక్షల పది దినాలు ఉపాధి పనులు నిర్వహించినప్పటికీ రాష్ట్రంలో 26 జిల్లాల్లో 26వ స్థానంలో ఉన్నట్లు చెప్పారు. వన సంరక్షణలో భాగంగా మొక్కల పెంపకం నిర్వహణ లో ప్రియాగ్రహారం క్షేత్ర సహాయకులు గొండ రమేష్ పనితీరును ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా నిఘాధికారి బి లవరాజు అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ ఎం జయరాం అదనపు సహాయకులు మురళీకృష్ణ యుగంధర్ మండల పరిషత్ అధ్యక్షులు ప్రతినిధి ముద్దాడ బైరగి నాయుడు పరిషత్ అధికారి ఈశ్వర రావు ఎస్ఆర్పి కె మన్మథరావు బి శ్రావణ్ కుమార్ ఏపీవోలు షర్మిల స్రవంతి రాజారావు ఈసీ గోవిందరావు ఆర్డబ్ల్యూఎస్ అధికారి పోలినాయుడు వైఎస్ఆర్సిపి మండల పార్టీ నాయకులు కనితి కృష్ణారావు పరిషత్ ఉపాధ్యక్షులు కోట అప్పారావు లండ ఎర్రయ్య ఎంపీటీసీలు భావన వైకుంఠరావు అశోక్ కుమార్ పొలాకి సర్పంచ్ మజ్జి రమణమ్మ సచివాలయ కార్యదర్శిలు నాగరాజు సాంకేతిక క్షేత్ర సహాయకులు వెలుగు సిబ్బంది సిసి రాజు పార్వతి పలురు పాల్గొన్నారు.

గ్రామాల్లో బెల్ట్ షాపులు వద్దు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : గ్రామాల్లో బెల్ట్ షాపులు నిషేధించాలని సంతబొమ్మాళి ఎస్ ఐ మధుసూదనరావు అన్నారు. పోలీస్టేషన్లో సర్పంచ్ లు, ఎంపీటీసీలతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, పాఠశాలలు, దేవాలయాలు వద్ద మద్యం సేవిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే పాఠశాలలు, గ్రామాలలో, రహదారి మలుపులు వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుకు, సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వంలో స్పీకర్

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : వైఎస్ జగన్ పరిపాలన జనం మెచ్చిన పాలన అని, జన సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. సరుబుజ్జిలి మండలం చిగురువలస గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో స్పీకర్ పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి మూడు న్నర ఏళ్లలో ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని తెలియజేస్తూ లబ్ధిపత్రాలను స్పీకర్ అందజేశారు. 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో చిన్నచిన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని అన్నారు. ఒక్కో సచివాలయానికి రూ. 20 లక్షల నిధులు ఇచ్చిన విషయం గుర్తు చేశారు. అభివృద్ధి కార్యక్రమాలకు ఒక్కో నియోజకవర్గానికి రూ.2 కోట్లు అదనంగా కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు బేవర మల్లేశ్వరరావు,పి ఎ సి ఎస్ అధ్యక్షులు కోవిలపు చంద్ర శేఖర్, స్థానిక సర్పంచ్ గొండేల సింహాచలం, స్థానిక నాయకులు అత్తులూరి మురళీమోహన్ అత్తులూరి రవికాంత్ మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు బోడ్డేపల్లి చామంతమ్మ, మండల బూత్ కమిటీ కన్వీనర్ మూడడ్ల రమణ, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు బద్రి రామారావు, మరియు వైఎస్సార్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

తులమున్నర పుస్తెలుతాడు చోరీ

విశాలాంధ్ర-జలుమూరు : మండలం, మర్రివలస గ్రామానికి చెందిన బగ్గ ధనలక్ష్మి మెడలో పుస్తెలు తాడు గుర్తుతెలియని వ్యక్తులు తెంపుకు పోయారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు.. ధనలక్ష్మి వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ ఉంటుందని, గురువారం ఉదయం మర్రివలస నుంచి నగరికటంకు వెళ్లే రహదారిలో తామర చెరువు గట్టు వద్ద ధాన్యం ఆరబెట్టి ఇంటికి వెళ్లామని, మళ్ళీ తిరిగి మధ్యాహ్నం 3గంటల సమయంలో ఆరబెట్టిన ధాన్యం పోగుచేసేందుకు వెళుతుండగా మార్గ మధ్యలో ఊదపొలం వద్దకు వచ్చేసరికి వెనుకనుంచి ఇద్దరు వ్యక్తులు బండిపై వచ్చి మెడలో ఉన్న సుమారు తులమున్నర బంగారం పుస్తెలతాడు తెంపుకొని నగరికటం వైపు బండితో వెళ్లిపోయారని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసిందని, కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు జలుమూరు ఎస్ఐ పి. పారినాయుడు తెలిపారు.

చంద్రబాబుకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-రణస్థలం: రాజాం నియోజకవర్గంలో జరగబోయే "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమా నికి విచ్చేసిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకి రణస్థలం, చిలకపాలెం జంక్షన్‌లో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి, ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కిమిడి కళా వెంకటరావు, టీడీపీ యువ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు, ఎచ్చెర్ల నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఘన స్వాగతం పలికారు.

రాజాం సభకు నియోజకవర్గ తెదేపా నాయకులు పయనం

కవిటిలో : విజయనగరం జిల్లా రాజాంలో గురువారం నిర్వహించే ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్య క్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బెందాలం అశోక్‌తోపాటు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు దక్కత ఢిల్లీరావు, ఆసి లీలారాణి, కొర్రాయి వాసు యాదవ్, ఎస్వీ రమణ, సంతోష్ కుమార్ పట్నాయక్, బాసుదేవ్ రౌలో, మణి చంద్ర ప్రకాష్, చిన్నబాబు, భీమారావురౌలో, కామేష్‌రెడ్డి, రఘుపాత్రుని శ్రీనివాస్ పట్నాయక్, వి.రంగారావు తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు చేపట్టాలి

మంత్రి డాక్టర్ సీదిరికి ఏపీఎన్జీవో వినతి

విశాలాంధ్ర-పలాస: పలాస-కాశీబుగ్గ మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ శివలక్ష్మి ఆత్మహత్యా యత్నానికి ప్రేరేపితం చేసిన మున్సిపల్ కమిషనర్ టి రాజగోపాల్ పై చర్యలు చేపట్టాలని రాష్ట్ర పశు సంవర్థక పాడి పరిశ్రమల అండ్ మత్స్య శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకి ఏపీఎన్జీవోస్ పలాస నాయకులు సభ్యులు వినతిపత్రం అందించారు. పలాస మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయనను కలిసి విన్న వించారు. ఉద్యోగులపై ఒత్తిడి తీసుకువచ్చిన తీరును వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగుల భద్రత సామాన్య స్వేచ్ఛ వాతావరణం కల్పించి ఉద్యోగులకు బాసటగా నిలవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలాస ఏపీ ఎన్జీవో అధ్యక్షులు బోనెల గోపాలరావు, కార్యదర్శి బి ఉపేంద్ర, అసోసియేట్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్ పట్నాయక్, వైస్ ప్రెసిడెంట్ పొట్నూరు శ్రీనివాసరావు, ఉదయకుమార్ పాత్రో, కోశాధి కారిగా నీలాపు ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో వినియోగదారుల వారోత్సవాలు...

విశాలాంధ్ర-హిరమండలం : గురువారం మండల కేంద్రమైన హిరమండలం ఆర్టీసీ కాంప్లెక్స్‌కు ఎదురుగా ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో మండల వినియోగదారుల సంఘ అధ్యక్షులు ఎవి సురేష్ వినియోగదారుల వారోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు ఎవి సురేష్ మాట్లాడుతూ వినియోగదారుల కమీషన్‌లలో కేసులను సమర్థవంతంగా పరిష్క రించుటలో భాగంగా వినియోగదారుల యాక్ట్, రక్షణ యాక్ట్ 2019 గూర్చి అవగాహన కల్గించడం జరిగిందని, ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశామని అంధవరం, వెంకట్ సురేష్ తెలిపారు. ఈనెల 18వ తేది నుంచి 24వ తేది వరకు గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓఎస్ కృష్ణవేణి, ఉపాధ్యాయినులు తదితరులు పాల్గొన్నారు.

వయో పరిమితి ఐదేళ్లు పెంచాలి

విశాలాంధ్ర-పలాస: పోలీసు ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయో పరిమితి ఐదేళ్లు పెంచాలని, ప్రిలిమ్స్ పరీక్ష సమయాన్ని 44 రోజుల నుంచి 90 రోజులకు పెంచాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సి.హెచ్.రవి,ల ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీలు డిమాండ్ చేశారు. గురువారం కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద అఖిల భారత విద్యార్థి సమైఖ్య (ఎఐఎస్ఎఫ్), అఖిల భారత యువజన సమైఖ్య (ఎఐవైఎఫ్) ఆధ్వర్యంలో పోలీసు ఉద్యోగులకు ధరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయో పరిమితిని ఐదేళ్లు పెంచాలని నిరసన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2018 తరువాత పోలీసు ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేశారని, నాలుగేళ్లుగా నిరుద్యోగులు కోచింగ్ సెంటర్లలో వేలకు వేలు ఫీజులు కడుతూ కోచింగ్ తీసుకుంటున్న నిరుద్యోగులు నోటిఫికేషన్ కోసం వేచి చూస్తుంటే వాళ్ల ఆశల మీద నిరుగార్చే విధంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వయస్సు పరిమితిని పెంచకుండా నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులను అన్యాయమన్నారు. కానిస్టేబుల్, ఎస్.ఐ పోస్టులకు 35 వరకు వయో పరిమితి పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయకులు శైలు, దేవకి, శ్రావణి, లావణ్య, బుజ్జి, జాను, షన్ముఖ, వంశీ, తిరుపతి, హర్షితలు పాల్గొన్నారు.

పట్టుదలతో విద్యను అభ్యసించాలి

విశాలాంధ్ర-పోలాకి : విద్యార్థులు పట్టుదల తో విద్య అభ్యసించాలని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పైడి ప్రవీణ అన్నారు. గురువారం ఈదులవలసలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదర్శ మోడల్ పాఠశాలలు నిర్వహించిన మాథ్స్‌డే సెలబ్రేషన్ కార్యక్రమంలో మాట్లాడారు. పాఠశాల ఆవరణములో విద్యార్థుల చేత సుమారుగా 90 ప్రాజెక్టులుచేసి విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు. అదేవిధంగా క్విజ్ పోటీలు, పలు సంస్కృతి కార్యక్రమములు నిర్వ హించారు. గణిత ఉపాధ్యాయులు కె.శ్రీనివాస రావు నవీన్ పాణిగ్రహి, శ్రీనివాసరావు పిడి నీలంరాజు, ఉపాధ్యాయుని పాల్గొన్నారు.

బ్యాంకు లావాదేవీలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయడం ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ విజ్ఞానం సాధ్యమవుతుందని తద్వారా వారి అభ్యసన విధానంలో మార్పు వస్తుందని ఇండియన్ బ్యాంక్ షళంత్రి బ్రాంచి మేనేజర్ రుంకాన అనిల్‌కుమార్ అన్నారు. సరుబుజ్జిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అకౌంటింగ్ అండ్ టేక్సేషన్ విద్యనభ్యసిస్తోన్న విద్యార్థులకు ఆన్ ది జాబ్ శిక్షణలో భాగంగా బ్యాంకు లావాదేవీలపై బ్యాంకులోనే ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరిన విద్యార్థులకు నెలరోజుల పాటు వివిధ ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిజ్ఞానం పొందేలా డీవీఈఓ కోట ప్రకాశరావు ఉత్తర్వులు జారీ చేశారనీ, తదనుగుణంగా ప్రిన్సిపాల్ రాబిల్లి భూషణరావు సూచనలమేరకు క్షేత్ర స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దుగ్గివలస రాంప్రసాద్ తెలిపారు. బ్యాంకింగ్ రంగంలో వస్తున్న మార్పులు, డిజిటల్ బ్యాంకింగ్, వివిధ రకాల దరఖాస్తులు నింపడం, డిపాజిట్, డబ్బులు బట్వాడా చేయడం, నెఫ్ట్ ద్వారా నగదు బదిలీ చేయడం వంటి అంశాలపై ప్రాక్టికల్ గా శిక్షణ ఇచ్చారు. అనంతరం విద్యార్థుల సందేహాలను అనిల్‌కుమార్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి దుగ్గివలస రాంప్రసాద్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ గౌతమ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

నిజమైన సేవకుడు వైఎస్ జగన్ : ఎంపీపీ

విశాలాంధ్ర-సోంపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిజమైన సేవకుడు అని రాష్ట్ర ప్రజల కష్టాలు, బాధలు గుర్తించి వారికి అన్ని విధాలుగా అండగా నిలబడిన ముఖ్యమంత్రి అని సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు పేర్కొన్నారు. వైఎస్ జగన్ జన్మదినం సందర్భంగా ఆయన గురువారం విలేకర్లతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గడచిన మూడున్నరేళ్లలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 90 శాతం వరకు నెరవేర్చిన వైఎస్ జగన్ దేశానికి ఒక రోల్‌మోడల్ అని అభివర్ణించారు. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అందుకు ముఖ్యమైన విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళ సంక్షేమం మొదలైన అనేక అంశాలపై దృష్టి సారించి ఆయా వర్గాల సంక్షేమానికి అభివృద్ధికి కృత నిశ్చయంతో కృషి చేస్తూ ఆయా రంగాలను తీర్చిదిద్దుతున్న సమర్థుడని వైఎస్ జగన్‌ను కొనియాడారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతిఏటా ఆయా వర్గాలకు అందించాల్సిన సంక్షేమ ఫలాలు, రాయితీలు, ఫీజు రియంబర్స్‌మెంట్‌లు, రైతు భరోసా, డ్వాక్రా రుణమాఫీ ఇలా అన్ని విషయాల్లోను సకాలంలో చెల్లింపులు జరిగిన అనేక వర్గాల అభిమానం చూరగొన్న వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. ప్రతిపక్షాలు, ఎల్లోమీడియా ఏకమై రాష్ట్ర ప్రభుత్వం పనితీరుపై ఓర్వలేక ఎంతగా బురద జల్లినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మరింత క్లీన్‌గా ఈ రాష్ట్రాన్ని ముందుకు నడిపించడం గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా రామానుజన్ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-బూర్జ : మండలంలోని గుత్తావల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం గణిత శాస్త్ర పితామహుడు రామానుజన్ జయంతి ఉత్సవాలను ప్రధానోపాధ్యాయులు పి రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులకు క్విజ్ పోటీలు, వ్యక్తిత్వ పోటీలు నిర్వహించారు. వీటితోపాటు ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేశారు ప్రధానోపాధ్యాయులు రామారావు మరియు గణిత ఉపాధ్యాయులు సిహెచ్ భాస్కరరావు రామానుజన్ గొప్పతనాన్ని గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఏవి శ్రీనివాస్, జీవశాస్త్ర ఉపాధ్యాయులు వై రమణ మూర్తి, ఏవి శివరామకృష్ణ మరియు ఇతర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీముఖలింగంలో పురాతన సంపదపై నిర్లక్ష్యం

విశాలాంధ్ర-జలుమూరు : దక్షిణ కాశీగా పేరొందిన శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం శ్రీముఖలింగంలోని శ్రీముఖలింగేశ్వర ఆలయంలో పురాతన సంపద పట్ల అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఆలయానికి ఎదురుగా ఉన్న పురాతన గంట స్తంభానికి ఇరువైపులా రెండు చెట్లు ఉండగా.. ఆ రెండూ ధ్వజ స్తంభం వైపు వాలి ఉన్నాయి. గాలులు వీచే సమయంలో ఆ రెండు చెట్లు కూలిపోతే ధ్వజస్తంభం దెబ్బతింటుంది.

పిచికారీ ద్వారా దోమల నివారణ...

విశాలాంధ్ర-హిరమండలం: గురువారం హిరమండలం మేజర్ పంచాయతీ లోని అన్ని వీధుల్లో దోమలు ను నివారించేందు కు ఫాగింగ్ మిషన్ ద్వారా దోమలు మందు పిచికారీ చేయించడం జరిగిందని సర్పంచ్ దేవుదల సుందరమ్మ పోలయ్య, ఇన్ ఛార్జ్ ఈఓ ఏ నర్సింగ్ రావు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ డి సుందరమ్మ మాట్లాడు తూ పంచాయతీ అభివృద్ధే ధ్యేయం పనిచేస్తున్న మని ప్రతీరోజు కాలువలను శుభ్రపరుస్తూ పారవేస్తూ పంచాయతీని శు భ్రపరుస్తున్నామని తెలిపారు.

ఎగ్జిబిషన్‌ను పరిశీలించిన ఛైర్మన్ దాసురాజు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం మరువాడ పంచాయతీ, ఎం మరువాడ ఎంపీయూపీ పాఠశాల లో జరిగిన, సైన్స్ ఎక్జిబిషన్ ను, పాఠశాల కమిటీ ఛైర్మన్, సర్పంచ్ ప్రతినిది, సూరాడ దాసురాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాథమిక స్థాయి నుండి, పరిశోధన, సృజనాత్మక శక్తి అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాంకేతికతను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర -ఆమదాలవలస : సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతిఒక్కరూ వినియోగించుకొని విద్యాధిక్యత సాధించాలని తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణిశ్రీ అన్నారు. గురువారం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎన్.కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలందరికీ నాణ్యమైన విద్య అందించాలని ఉద్దేశంతో ఈ ట్యాబ్ లను 8, 9 తరగతి విద్యార్థులకు అందించి వారిలో సాంకేతిక విజ్ఞానాన్ని అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఉన్న పాఠ్యాంశాలన్నిటిని ఈ ట్యాబ్‌లలో పొందుపరచడం జరిగిందని వివరించారు. విద్యార్థులు వీటిని వినియోగించుకుని ఉన్నత చదువులకు పయ నించాలని తెలిపారు. పేదలందరికీ కార్పొరేట్ విద్య అందించేందుకు ప్రభుత్వం కృతనిత్యంతో ఉందని అందులో భాగంగానే ఇంగ్లీష్ బోధన ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, ఎంపీటీసీ, ఉపాధ్యాయులు విద్యార్థులతో పాటు వైసిపి నాయకులు తమ్మినేని శ్రీరామ్ మూర్తి, శ్రీనివాసరావు, రామచంద్ర రావు, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర-టెక్కలి : నియోజవర్గ జోనల్ స్థాయి వాలీబాల్, కబాడీ, బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గురువారం బహుమ తులను ప్రధానం చేశారు. ఈ కార్యక్ర మాన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల టెక్కలి యందు శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖ అధికారి పగడాలమ్మ ప్రారంభోత్సవం చేశారు. జోనల్‌స్థాయి పోటీలలో టెక్కలి నియోజక వర్గం, పాతపట్నం నియోజకవర్గం క్రీడాకారులు పాల్గొన్నారు. గెలిచిన టీం విన్నర్, రన్నర్ వాలీబాల్, కబాడీ, బాల్ బ్యాడ్మింటన్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి దాసరి నాగభూషణరావు, మీటు అఫీషియల్ మేనేజర్ వై.శేఖర్ బాబు, జోనల్ ప్రెసిడెంట్ బాడాన నారాయణరావు, సెక్రెటరీ సిహెచ్.జగ్గమ్మ, వ్యాయామ ఉపాధ్యాయులు జైజై రెడ్డి, కేకే రామిరెడ్డి, తిరుపతిరావు, రమేష్, శ్రీను, రాజా, వెంకటరమణ, రఘునాథరావు, 9 మండలాల నుండి సుమారుగా 800 మంది హాజరయ్యారు.

పెద్దలంబ దళితులకు శ్మశాన వాటిక సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర-సారవకోట : మండలం పెద్దలంబ దళిత కుటుంబాలకు శ్మశాన వాటిక సౌకర్యం కల్పించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్ల గోపి డిమాండ్ చేశారు. గురువారంనాడు సారవకోట మండలం పెద్దలంబ దళితవాడను డి.హెచ్.పి.ఎస్. నేత యడ్ల గోపి సందర్శించారు. ఈ మేరకు పెద్దలంబ దళితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో దళితులు మరణిస్తే పొలాల్లో వెళ్తూ పొలం గట్టుపై అంత్యక్రియలు చేసే సందర్భంలో ఎదుర్కొంటున్న సమస్యలు ఆయనకు వివరించారు. ఆ సందర్భంలో మృతిని కుటుంబ సభ్యులు, చుట్టాలు, బంధువులు, స్నేహితులు ఇదేం ఖర్మరా అంటూ పడే మానసిక ఆవేదన వర్ణనాతీతం అన్నారు. పెద్దలంబ దళితులు మరణిస్తే దహనం చేయుటకు కనీసం శ్మశాన వాటిక సౌకర్యం ప్రభుత్వాలు కల్పించపోవడం అన్యాయమని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి డభై అయిదేళ్ళు గడిచినా దళితుల పరిస్థితి దారుణంగా ఉందని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి వంటి కనీస సౌకర్యాలు దళితులకు అందని ద్రాక్షలా మారాయని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కూడా నేటి పాలకులు కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెట్టిచాకిరీ చేస్తూ జీవితాంతం బానిసలా, ఓట్ల బ్యాంకులా దళితులను చూస్తున్న పాలకులు మరణించిన దళితుడుకు దహనం చేసే కనీస సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు.దళిత వాడలకు శ్మశాన వాటికలు,శ్మశాన వాటికలకు రహదారి సౌకర్యం కల్పించుటకు ముఖ్యమంత్రి చొరవ చూపాలని కోరారు. పెద్దలంబ దళితులకు శ్మశాన వాటిక సౌకర్యం కల్పించే వరకూ డి.హెచ్.పి.ఎస్. ఉద్యమిస్తోంది గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పెద్దలంబ గ్రామ దళితులు పోతల పోలయ్య, అరెపల్లి అర్జున్, అరెపల్లి మురళీ, తుంగాన చిరంజీవి, మల్లవరపు రామారావు, పోతల నాగరాజు, తొంప సత్యం, వి.కృష్ణ, మల్లవరపు భద్రయ్యలు పాల్గొన్నారు.

గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్

విశాలాంధ్ర-టెక్కలి: టెక్కలి లో ఉత్తరాంధ్ర గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ దువ్వాడ. శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర గ్రానైట్ ఓనర్స్ వివిధ సమస్యలపై చర్చించారు, భవిష్యత్తు కార్య చరణకు, గ్రానైట్ అభివృద్ధికి తీసుకోవాల్సిన విషయాలపై చర్చించారు.ఈ కార్యక్రమం లో ఉత్తరాంధ్ర గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సుంకర. కృష్ణ, మాజీ అధ్యక్షులు చింతాడ. గణపతి, కోట. మురళీ,ఉపాధ్యక్షులు వరుదు. దేవి ప్రసాద్, కార్యదర్శి హరి, ఉత్తరాంధ్ర లోని పలు గ్రానైట్ ఓనర్స్, తదితరులు పాల్గొన్నారు.